సీపీఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతంగా జరపాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రైతులు, కార్మికులు, కష్టజీవులు, ఉద్యోగ, విద్యార్థి, యువజన, మహిళా, సామాన్య, మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతంగా జరిపి ఎర్రను జెండా ఎగరేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీకాకుళం రామలక్ష్మణ జంక్షన్ వద్ద గల కామ్రేడ్ డి.ఎన్.ఆర్.క్రాంతి భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 1925లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఆవిర్భవించిందని అన్నారు. భారత దేశ విముక్తి కోసం, రజాకార్ల, భూస్వాముల దోపిడీకి నిరసన,కార్మిక వర్గ పోరాటాలకు అండగా సుదీర్ఘ పోరాటాలు చేసిన వీరోచిత పోరాటాల చరిత్ర సీపీఐ పార్టీదని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, కూడు, గూడు పోరాడిందని అన్నారు. దున్నే వాడిదే భూమి అని సుదీర్ఘ పోరాటాల ద్వారా భూసంస్కరణల చట్టం సాధించి లక్షలాది ఎకరాలు పేద రైతులకు అందేలా ప్రాణ త్యాగాలు,ఆత్మ బలిదానాలు, అక్రమ నిర్బంధాలు,అరెస్టులు,లాఠీ తూటాలకు వెనుకడుగు వేయని వీరోచిత విప్లవ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అన్నారు.స్వాతంత్ర్య సమరంలో కీలక భూమిక భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు.ప్రైవేటీకరణ, సరళీకరణ,ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా గత ముప్పై రెండేళ్ళుగా ప్రజా పోరాటాలు చేస్తున్నామని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేస్తూ రైతులకు,కార్మికులకు, విద్యార్థి, యువజన, మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు.శ్రీకాకుళం జిల్లాలో పార్టీ నాయకులు కార్యకర్త,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు డిసెంబరు26వ తేదీన సీపీఐ పార్టీ జెండాను ఎగుర వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిక్కాల గోవింద రావు, టి.తిరుపతి రావు, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ముడిదాన భాస్కర రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము,రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ దృష్టికి వర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అమరావతిలోని రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మంగళవారం కలిశారు. అమరావతిలో జరిగిన వికసిత. భారత్ 20047 కార్యక్రమానికి హాజరైన విసి గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వర్సిటీలో ఇటీవల చేపట్టిన కార్యక్రమాలను వివరించారు వర్సిటీలో ప్రారంభించిన ఉపాధి కోర్సులను ప్రగతి కార్యక్రమాలను గవర్నర్ వివరించినట్లు వీసి తెలిపారు.

జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

- పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే అభ్యర్థులను మార్చుతున్నారన్నారని పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ ప్రకటించిన 11 మంది ఇన్‌చార్జుల్లో ఒక్కరూ కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి నాయకులను మార్చినంత మాత్రాన జగన్ రెడ్డి తలరాత మారదని, దగాకోరు జగన్ రెడ్డి పాపం పండిందన్నారు. జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలు పైన మీద ఇప్పటికే ప్రజలు పీకలు దాకా కోపంతో ఉన్నారని, మన భవిష్యత్తుకు గ్యారెంటీతో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ప్రజలు ఇంటికి పంపడం కూడా గ్యారెంటీ అన్నారు. వైఎస్సార్‌సీపీ 11 మంది ఇంచార్జుల్లో ముగ్గురు మంత్రులు ఉన్నారు. స్థానికంగా వారిపైన వ్యతిరేఖత, అవినీతి ఆరోపణలు, ప్రజలతో సత్ సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వైఎస్సార్‌సీపీ ఇంచార్జుల మార్పుల పేరుతో కొత్త నాటకం ఆడుతోందని, జగన్ రెడ్డి ఇంచార్జులను మార్చుతున్నారు... కానీ ఏపీ ప్రజలు ఏకంగా జగన్ రెడ్డినే మార్చేందుకు సిద్దంగా ఉన్నారని, ఇప్పటి వరకు వైసీపీ నాయకులు చేసినదంతా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను దోచుకోవడం, వారిని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేదం. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నాటకాలు ఆడిన వైసీపీ ప్రభుత్వం. అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. మంగళగిరిలో గెలుస్తారని తెలిసినప్పుడు సీటు రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి ఓడిపోతారని తెలిసినప్పుడు మాత్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవికి ఇచ్చారని, బీసీల మీద జగన్ రెడ్డికి ఉన్న కపట ప్రేమకు ఇదే నిదర్శనమన్నారు.

14న సీఎం చేతులమీదుగా కిడ్నీ ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర-పలాస : ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో మృత్యువాత పడడమే కాకుండా ఎంతో మంది వ్యాధిగ్రస్తులుగా బాధపడుతున్నారని, ఈ ప్రాంతంలో కిడ్నీ ఆసుపత్రి, పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో నాలుగేళ్ల క్రితం శంకుస్థాపన చేసి 14న ఆయన చేతులమీదుగా ప్రారంభించేందుకు పలాస రావడం ఆనందంగా ఉందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస రైల్వే క్రీడా మైదానంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలు శివారు ప్రాంతాలు కావడం, ఉద్యమాల గెడ్డ కావడంతో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, గతంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఆయా ప్రాంత ప్రజలు ఆయన దృష్టికి తీసుకు వెళ్ళడంతో ఈ ప్రాంత అభివృద్ధికి కంకణం కట్టారన్నారు. కిడ్నీ వ్యాధి నివారణకు రూ. 700 కోట్లు వ్యయంతో ఇంటింటికి కొళాయి ద్వారా తాగునీరు అందించేందుకు కంచిలి మండలం మకరాంపురం వద్ద జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ సుజల ధార ప్రారంభిస్తారని తెలిపారు. పలాస నియోజక వర్గంలో రెండు పిహెచ్ సిలు, మూడు అర్బన్ హెల్త్ సెంటర్లు ఇచ్చారని, అలాగే నాలుగు జూనియర్ కళాశాలలు, పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారన్నారు. దివంగత నేత అప్పయ్య దొర హయాంలో ప్రారంభమైన రైల్వే వంతెన, ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు గత ప్రభుత్వాల హయాంలో నిలిచిపోతే నేడు సిఎం జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఆఫ్ షోర్ రిజర్వాయర్, రైల్వే వంతెన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. తితిలీ తుఫాన్ పరిహారం రెట్టింపు సాయం

అందించామన్నారు. మత్స్యకారుల కోసం నువ్వులరేవు మంచినీళ్ళ పేట మధ్యలో హార్బర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిన్న నాటి నుంచి వింటున్న బావనపాడు పోర్ట్ మూలపేట పోర్ట్‌గా మంజూరు చేయడమే కాకుండా పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఉత్తరాంధ్ర వెనుక బాటుతనం చూసి విశాఖపట్నం రాజదానిగా చేసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి జగన్ పాటుపడుతున్నారు. అభివృద్ధి కారకుడైన జగన్ పర్యటనకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు తరలిరావాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైశ్య కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిది పాలిన శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుజ్జు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పాగోడులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని పాగోడు పంచాయతీలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ వాన గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ముందుగా వైసీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయంలో ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఆయనతోపాటు సర్పంచ్ దామ మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో భారత్ వికసిత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన భారత్ వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర భారతదేశంలో ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ఈ యాత్రలో ప్రతిబింబించనున్నాయని తెలిపారు.ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం గిరిజనులు,ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు,చర్యలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను రూపొందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూడి నీలాచలం, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి,ఈవో వీరభద్ర స్వామి,ఏపిఎం జి గోవింద్,ఎంపీటీసీ ప్రతినిధి దుద్ది ధర్మారావు, పిన్నింటి జయరావు తదితరులు పాల్గొన్నారు.

పాలతలగాంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం పాలతలగాం పంచాయితీలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం స్థానిక సర్పంచ్ నక్కిట్ల అప్పన్న ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్దిని కేంద్ర మాజీ కేంద్రమంత్రి డా.కిల్లి కృపారాణి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఏసిఎస్ ఛైర్మన్ కెల్లి జగన్నాయుకులు (గోవిందరావు వివరించారు. అనంతరం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా పార్టీ కన్వనర్ జీరు బాబురావు, మండల జేసిఎస్ కన్వీనర్ మోది భాస్కరరెడ్డి, సర్పంచులు, బుసకల లక్ష్మీ కాంతం లక్ష్మయ్య, మార్పు అశోక్, లోకనాదము, మండల వైకాపా యువ నాయకులు నక్కిట్ల నరేష్, చింతాడ శ్యామలరావు, లోళ్ళ శ్రీను స్వామి, సెక్రటరీ రాజేంద్ర, సచివాలయ సిబ్బంది, క్లస్టర్ వాలంటర్లు గృహసారధులు, కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఒప్పంద ఉద్యోగులు సమ్మె బాట

- 20 నుంచి నిరవధిక సమ్మెలోకి

విశాలాంధ్ర-ఆమదాలవలస : సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఒప్పంద, పొరుగు సేవలు ఉద్యోగులు సమ్మెబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు లకు రావలసిన జీతాల బకాయిలతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, న్యాయమైన కోర్కెలు వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం శ్రీకాకుళం ఎస్ఎస్ఏ జేఏసీ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఏపిసీ రోనంకి జయప్రకాష్‌కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యో గులను రెగ్యులర్ చేయాలని అందరికీ మీనిం గ్ ఆఫ్ టైం స్కేలు అమలుచేసి వెంటనే వేత నాలను పెంచాలని కోరారు. ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరుతున్నారు. ఈ సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో శ్రీకాకుళం జిల్లా సిఆర్ఎంటి యూనియన్ అధ్యక్షులు పిటి నాయుడు, ప్రధాన కార్యద ర్శి బి గిరిధర్, ఎం ఐ ఎస్ యూనియన్ అధ్యక్షులు పైడి మురళీకృష్ణ, ప్రధాన కార్య దర్శి గౌరీ శంకర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ యూనియన్ అధ్యక్షులు రాము మరియు ఉషారాణి, ఐఆర్టి నాయకులు భాను ప్రకాష్, అకౌంటెంట్ యూనియన్ నాయకులు శివ మరియు మెసెంజర్ యూనియన్ నాయకు లు పోతయ్య మరియు సిఆర్ఎంటి యూని యన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ రామకృష్ణ, శ్రీని వాసరావు, యుగంధర్, బి.నర్సింగరావు, వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : అంగన్వాడీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం ఎచ్చెర్ల లోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఎచ్చెర్ల జి శిగడం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆందోళన చేపట్టారు. కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ 26 వేలకు పెంచాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని యాప్ల నుంచి విముక్తి కలిగించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ మండలాల్లో 179 అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వి రమణ, యూనియన్ నాయకులు యు శారద, కే.ఉమామహేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు సిజిఆర్ఎఫ్ సేవలు

- చైర్ పర్సన్ డాక్టర్ బి సత్యనారాయణ

విశాలాంధ్ర-ఆమదాలవలస : విద్యుత్ వినియోగదారులకు సి జి ఆర్ ఎఫ్ కన్స్యూమర్ గ్రీవెన్స్ ద్వారా న్యాయ సేవలు అందించనున్నామని సంస్థ చైర్పర్సన్ చైర్‌పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల నుంచి వినతుల స్వీక రించారు. అనంతరం వినియోగదారుడు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని వివరించారు. విద్యుత్తు వాడకముదారులు ఎదుర్కొనే సమస్య లను ఫారంకు అందించాలని 60 రోజుల్లోగా పరిష్కారం చూపుతామన్నారు. ఇందుకు సంబంధించి దూసిపేట, ఎచ్చెర్ల ప్రాంతాల నుంచి రైతులు పంట పొలాలకు విద్యుత్ మీటర్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. అలాగే వేరే వారి మీటర్లకు తమ ఆధార్ కార్డులో అనుసంధాన మయ్యాయని వాటిని తొలగించి ప్రభుత్వం నుంచి మాకు అందే పథకాలను అందించాలని కోరుతూ వినతుల అందాయి. అనంతరం స్థానిక డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు వారం సేవలను, పనితీరు ను వివరించారు. న్యాయం అందరికీ సమాన మేనని సి జి ఆర్ ఎఫ్ ద్వారా అందిస్తున్న న్యాయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో విద్యా ర్థులు ఈ సంస్థ విధి విధానాలను రైతులకు గ్రామస్తులకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ నెంబర్ హరిబాబు, విద్యుత్ శాఖ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

మీ భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా

- ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తాం
- మీ పిల్లల భవిష్యత్తుకి నేను గ్యారెంటీ - కూన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ సరుబుజ్జిలి పంచాయతీలోని, సరుబుజ్జిలి మరియు దుబ్బులు పేట గ్రామంలో భవిష్యత్ గ్యారంటీ కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి మీ పిల్లల భవిష్యత్తు కి మేము గ్యారెంటీ అంటూ ఆరు గారెంటీల కరపత్రాన్ని పంపిణీ చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, 3-ఉచిత గ్యాస్ సిలిండర్లు(దీపం), మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత, యువగలం మరియు బీసీలకు రక్షణ చట్టం తెచ్చే విధంగా వెనకబడిన తరగతుల వారందరికీ అండగా ఉంటామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, మీ పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందని అన్నారు. మేధావులు విద్యావంతులు రేపటి భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నారని, నిరుద్యోగులు చంద్రబాబు పై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చే విధంగా భవిష్యత్తు గ్యారెంటీ పత్రాన్ని ప్రతి ఇంటికి అందజేస్తున్నామని రవికుమార్ తెలియజేశారు. పార్టీలకు అతీతంగా బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే చంద్రబాబు నాయుడు బాధ్యతని, కచ్చితంగా రేపు ఏర్పాటయ్యేది తెలుగుదేశం ప్రభుత్వం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివాల సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందా, మండల అధ్యక్షుడు అంబాల రాంబాబు, జిల్లా తెలుగు యువత ప్రతినిధి కూన సంజీవ్, కొర్ను సూర్యనారాయణ, మీసాల రామారావు, కూన గణపతి రావు, కూటికుప్పల కోటేశ్వరరావు, స్థానిక నాయకులు ఎండ రామారావు, కొమనాపల్లి రవికుమార్, దవల సింహాచలం, గుర్రాల చిన్నబాబు, ఇల్లాకుల ప్రభాకర్ మరియు టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'అక్రమాలకు పాల్పడితే క్షమించేది లేదు'

విశాలాంధ్ర-జలుమూరు: ఉపాధి హామీ పథకం సిబ్బంది అక్రమాలకు పాల్పడితే క్షమించేది లేదని డ్వామా పీడీ జీవి చిట్టిరాజు అన్నారు. జలుమూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 10 రోజుల పాటు గ్రామాల్లో పర్యటించిన సామాజిక తనిఖీ డిఆర్పీలు గుర్తించిన అంశాలను ప్రజా వేదికలో చదివి వినిపించారు. మాస్టర్లు దిద్దుబాట్లు, కొలతల తేడాలు, చనిపోయిన మొక్కలపై పిడి సిబ్బందికి రికవరీలు రాశారు.

అధికారలాంచనాల మధ్య జవాన్ అంత్యక్రియలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ దుబ్బ రామారావు రాజాస్థాన్ ఉదన్‌పూర్‌లో విధినిర్వాహణలో అనారోగ్యంతో అసుపత్రిలో చికిత్స పొందుతూ అదివారం మృతిచెందాడు. ఆయన మృతదేహం మంగళవారం తెల్లవారు జామున గ్రామానికి చేరుకొంది. మృతదేహాన్ని కుటుంబసభ్యులు, గ్రామస్థుల మధ్య అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా స్థానిక ఎస్ఐ షేక్‌మహ్మద్‌అలీ మృతదేహం పై పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతదేహంతో వచ్చిన బిఎస్ఎఫ్ బెటాలియన్ సిబ్బంది, స్థానిక పోలీసులు కావాత్ నిర్వహించి అంత్య క్రియలు చేయట్టారు. మృతదేహం గ్రామానికి చేరుకోగానే గ్రామస్థులు, బంధువులు రోధనలు విన్నంటాయి.

లోకేష్ పాదయాత్రలో అశావాహులు

పాతపట్నం, పాలకొండ టీడీపీ టిక్కెట్లకు పోటీపడుతున్న మామిడి, పడాల

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకిష్. యువ గళం పాదయాత్ర మూడు వేల కిలోమీటర్లు పూర్తయిన తూర్పు గోదావరి తుని మండలం తోటగుంట వద్ద లోకేష్ సాగిస్తున్న పాద యాత్రలో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజిక వర్గం నుండి టీడీపీ టికెట్ ఆశిస్తున్న ప్రముఖ సామాజిక వేత్త ,ఆ పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు, పక్కనున్న పాలకుండ నియోజకవర్గం నుండి ఆశిస్తున్న టీడీపీ నాయకురాలు, నారీశక్తి రాష్ట్రపతి అవార్డ్ గ్రహీత పదాల భూదేవిలు లోకేష్ వెంట అడుగులో అడుగు వేసుకుంటూ కొంత దూరం నడిచారు. పాతపట్నం నుండి మాజీ ఎమ్మెల్యే సిటింగ్ అభ్యర్థి కలమట వెంకటరమణ మూర్తిని కాదని తనకే టికెట్ ఇవ్వాలని ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు పార్టీ జాతీయ

అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ,ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లకు పదేపదే కలిసి కోరుతున్నారు. అదేవిధంగా పాలకుండ నియోజక వర్గం నుండి రానున్నఎన్నికల్లో తనకే పార్టీ టికెట్ ఇవ్వాలని పదాల భూదేవి చంద్రబాబు లోకేష్‌లను పదే పదే వివిధ సందర్భాల్లో కలుస్తూ అభ్యార్దిస్తునారు ఇక్కడా పాలకుండ న నియోజక వర్గం పార్టీ ఇంచార్జి, సిటింగ్ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గత రెండు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు ఈసారి కూడా పాలకుండ టికెట్ నిమ్మక జయకృష్ణకే అని టీడీపీలోని ఒక వర్గం భావిస్తుండగా, ఆ పార్టీలోని రెండో వర్గం భూదేవికి రానున్న ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ పైరెండు నియోజిక వర్గాల్లో. వరుసుగా మూడు సార్లు టీడీపీ ఓటమి చెందింది ఈసారి రానున్న ఎన్నికల్లో ఆచితూచి టీడీపీ అభ్యర్థుల ఎంపిక చేస్తుంది అని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మరి టీడీపీ అది నాయకత్వం పాత పట్నం,పాలకుండ నియోజిక వర్గాల్లో సిట్టింగ్ అభ్యర్థులు కలమట వెంకరమణ మూర్తి, నిమ్మక. జయకృష్ణలకే టిక్కెట్లు ఇస్తుందా ఆశావాహులు మామిడి గోవిందరావు, పడాల భూదేవిలకే పార్టీ టికెట్ ఇస్తుందా అన్నది వేచి చూడాలి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం బుషాభద్ర విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ వైర్లుకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలను తొలగించనున్నందున బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల బుషాభద్ర, బాతుపురం, రామకృష్ణాపురం, సుంకిడి, మాకన్నపురం, విక్రంపురం, ఎంజీపురం తదితర గ్రామాలకు కలిగే అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలి : మంత్రి డా. సీదిరి

విశాలాంధ్ర-పలాస : తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖా మంత్రి డాక్టర్ సీదిరి. అప్పలరాజు ఆకాంక్షించారు. ఆంధ్ర సారశ్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రబ్ది నీరాజనంగా డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన రాజమండ్రిలో జనవరి 5,6,7 తేదిలో నిర్వహించనున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడ పత్రికను మంగళవారం పలాస క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీదిరి మాట్లాడుతూ తెలుగు జాతి సాహితీ, సా%శీ%స్కృతిక ఆత్మ గౌరవం వైభవం విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షించారు. తెలుగు భాషలో సాహితీ ప్రక్రియలపై, తెలుగు వైభవాన్ని చాటిచెప్పే ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నందుకు నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ ను, చైతన్య రాజుని అభినందించారు. ఈ మహాసభలను జయప్రదం చెయ్యడం తెలుగు వారందరి భాద్యత అని అన్నారు. శ్రీకాకుళం ఆంధ్ర సారస్వత పరిషత్ సంచాలకులు లఖినాన. రవికుమార్ మంత్రి సీదిరికి ఆహ్వానపత్రిక అందచేసారు. ఆ మూడు రోజులు నిర్వహించ నున్న కార్యక్రమాలు గురుంచి వివరించారు. ఈ మహాసభల్లో నిర్వహణలో బాగస్వామ్యం అవుతున్న శ్రీకాకుళం శాఖ కార్యక్రమవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లోజిల్లా సారస్వతా పరిషత్ కార్యవర్గం డాక్టర్ గంజి ఏగ్రా, సంపతి రావు సౌమ్య ఎల్ వెంకటాచలం, కట్టాపార్థ సారధి పైడి రాము, అనిల్ రాజ్ ఏపీటీ ఏఫ్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బల్ల సుభాష్ బాబు కంచరాన రమేష్ పలాస సారస్వత కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కి గ్యారంటీ... బాబు షూరిటీ

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మండలం అయోధ్యపురం పంచాయతీలో చిన్నరోకర్లపల్లి గ్రామంలో టెక్కలి తెదేపా మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో మంగళవారం భవిష్యత్‌కి గ్యారంటీ - బాబు షూరిటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ గ్యారెంటీ ఉంటుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, ఇప్పిలి జగదీష్, గున్న వెంకటరమణ, బొడ్డు నాగభూషన రావు,కోప్పల నగేష్,సనపల మురళి,బొబ్బిలి శ్రీను,కరుకోల లక్ష్మణ్, ఢిల్లీ, బొడ్డు నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు ముఖాల్లో చిరునవ్వులు చూడటమే సీఎం లక్ష్యం

- పంటకు మేలైన మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వ చర్యలు - ఏపీ శాసనసభాపతి తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : రైతు పండించిన ప్రతి గింజకు మెరుగైన మద్దతు ధర చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం ఆమదాలవలస మండలం కొరాపాం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద కృష్ణాపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరికరాలు పరిశీలించారు. ధాన్యం తేమ శాతంను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సభాపతి మాట్లాడు తూ ఖరీఫ్ 2023-24 సీజనుకు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభ మైందన్నారు. జిల్లాలోగల రైతు భరోసా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ద్వారా ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని సభాపతి స్పష్టం చేశారు. రైతులు తాము పండించిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లు చూడాలని, దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యంను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యం సేకరణ సహాయ ఏజన్సీలకు అనుసంధానం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సభాపతి కోరారు. ఒక క్వింటాల్ కు ప్రభుత్వం సాధారణ రకంకు,గ్రేడ్-ఏ రకానికి వేర్వేరు ధరలు నిర్ణయించిందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కార్యాలయ%శీ%లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సేపేన శ్రీరాములు, శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ లు మానుకోండ వెంకటరమణ, సోమరాజు జగన్నాథం పిఏసీఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు సోమరాజు తేజ ఎన్ని రామచంద్రయ్య మెట్ట ఆనందరావు పి ఎ సి ఎస్ మెంబర్ నక్క కన్నబాబు,బగ్గు కుమార్ మరియు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఐతమ్‌లో నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్అండ్ హెచ్ ఆంగ్లవిభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విదులు నిర్వహిస్తున్న నడిమింటి శైలజ రచించిన' ఇంగ్లీషు కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఇంజినీర్స్' అనే నూతన పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటలో తెలిపారు. ఈ పుస్తకం వల్ల ఇంగ్లీషులో నైపుణ్యతలు పెంపొందించుకోవా లనుకున్న బిటెక్, ఎంటెక్ ఇతర కోర్సుల విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రచయిత శైలజకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, హెచ్ఒడి డాక్టర్ ఆర్.శాంతికుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

కిడ్నీ రోగులకు వరం.. పరిశోధన కేంద్రం

-రూ.700 కోట్లతో నిర్మించిన శుద్దజల ప్రాజెక్టు
- 14న ముఖ్యమంత్రిచే ప్రారంభం

విశాలాంధ్ర-పలాస: కోనసీమను తలదన్నే ప్రకృతి అందాలు.. సముద్ర తీర ప్రాంతం.. చుట్టూ కొబ్బరి చెట్లు.. పచ్చటి పొలాలు. జీడిమామిడి తోటలతో అలరారుతూ అహ్లాదాన్ని కలిగించే వాతావరణం ఈ ప్రాంతం సొంతం. అయినా ఇక్కడ మరణమృదంగం మ్రోగుతూనే ఉంది. శ్మశాన వాటిక సమాధులుగా మిగులుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ఆరు మండలాల కథలు సమాధుల దగ్గరే మొదలవుతాయి. ప్రతీ రోజు ఎక్కడో చావు మేళం.. ఎవరిదో పుత్ర శోకం.. పగిలిన గాజుల శబ్దం.. నిన్నటి వైభవం.. నేడు తెల్లచీరలో నైరశ్యం. చెదిరిన కుంకుమ తిలకాలు... మరణాలకు ఏడ్చి ఏడ్చి ఆ ఊళ్ల కన్నీటి దారలు స్థంభిస్తున్నాయి... శవాలు మోసీమోసీ ఆత్మీయుల భుజాలు కాయలు కాస్తున్నాయి. శవం కాలిన వాసనలు ఆ పల్లెలకు నిత్యకృత్యాలు... కంచిలి, కవిటి, సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాలను కలిపి ఉద్దానమని పిలుస్తారు. ఆ ఆరు మండలాల్లో ఎవరిని కదిలించినా ఒక్కటే వ్యథ... ఎవరి గుండెల్ని తడిమినా ఒకటే భయం... ఎవరి కథ విన్నా ఒకటే విషాదం... ఎవరి మరణానికైనా ఒకటే కారణం.. అదే ఉద్దానం కిడ్నీ పాడైంది.... ఇక్కడ 20 ఏళ్లుగా మూత్రపిండ (కిడ్నీ) వ్యాధులు ప్రజల్ని పీడించి ఏడిపిస్తున్నాయి. ఎంతమంది దీని బారిన పడి మృత్యువాత పడ్డారో రికార్డుల్లో లేవు. ఎంతమంది బతికున్నారో లెక్కేసుకోవడమే సులభం. ఈ మాయ రోగానికి పిల్లలన్నా మమకారం లేదు. పెద్దలన్నా గౌరవం లేదు. మహిళలన్నా సానుభూతి లేదు. యుక్తవయస్సు మొదలు ఏడుపదుల వయోధికులదాకా ఎవరిన్ని వదల్లేదు. రెండు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో మూత్ర పిండ వ్యాధులు ప్రబలుతున్నాయని అధికారికంగా గుర్తించినా ఇప్పటి దాకా సమగ్ర అధ్యాయనమే లేదు. కిడ్నీ వ్యాధులకు ఈ ఊళ్లంటే ఎందుకంత కక్షో ఇప్పటికీ చెప్పలేకపోతున్నారు. అప్పడప్పుడు హడావుడిగా వచ్చిన అధికారులు నీటి పరీక్షలు, రక్తనమూనా పరీక్షలు చేయిస్తామని మాట ఇచ్చి మొహం చాటేస్తున్నారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై గతంలో సర్వే నిర్వహించం... త్వరలోనే మరోసారి అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధనలు చేయిస్తామని గతంలో చెప్పిన పాలకులు దానిని మరవడం ఈ మండలాల ప్రజలకు శాపంగా మారింది.

జగన్ పాదయాత్రతో.. : ఈ దశలో ప్రతిపక్ష నాయకుని హెరాదాలో వై.ఎస్ జగన్మోహనరెడ్డి నిర్వహించిన పాదయాత్రలో ఈ ప్రాంతంలో పర్యటించే సమయంలో ఉద్దానం కిడ్నీ బాధితుల గోడును విన్నారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలాస ప్రాంతంలో కిడ్నీ ఆసుపత్రితో పాటు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీతో పాటు డయాలసీస్ చేసుకున్న కిడ్నీ రోగులకు పదివేల రూపాయలు పింఛను మంజూరు చేస్తామని, ఉద్దాన ప్రాంత గ్రామాలకు శుద్దజలం ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఉద్దాన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారు. పలాస ఎమ్మెల్యే డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవతో 06 సెప్టెంబరు 2019న 50 కోట్ల రూపాయలతో 200 పడకల ఆసుపత్రి తోపాటు కిడ్నీ పరిశోధన కేంద్రంకు భూమిపూజ చేశారు. రెండేళ్ల కరోనా కాలంలో నత్తనడకన సాగిన ఆసుపత్రి నిర్మాణ పనులు తరువాత వేగవంతంగా జరగడంతో ఈ నెల 14వ తేదీన భూమిపూజ చేసిన చేతులతోనే ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయడం విశేషం. ఉత్తరాంధ్ర జిల్లాలోని అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి మరెక్కడా లేదని, కేవలం కిడ్నీ రోగులకే కాకుండా అన్ని రోగాలకు చికిత్స అందజేస్తారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.

రూ. 700 కోట్ల వైఎస్ఆర్ సుజలదార : ఉద్దానం పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఈ ప్రాంత ప్రజల మృత్యుఘోష విన్నారు. కిడ్నీ మహమ్మరిని తరిమికొట్టేందుకు చర్యలు తీసుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఈ ప్రాంతానికి కిడ్నీ పరిశోధన కేంద్రం శుద్దజలం ప్రాజెక్టులు కేటాయించి మానసపుత్రికలుగా అందజేశారు. శుద్దజలం అందించే వై.ఎస్.ఆర్ సుజలధార సురక్షిత తాగునీటి ప్రాజెక్టు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో కలిసి రూపకల్పన చేశారు. 700 కోట్ల రూపాయలతో నిర్మించే బృహత్తర పథకంకు 9 ఏప్రిల్ 2020లో భూమిపూజ చేసి నిర్మాణ పనులను మెగా ఇంజనీరింగ్ కంపెనీకి అప్పగించారు. ఈ పనులు కూడా పూర్తి కావడంతో ఈ నెల 14న కంచిలి మండలం మకరాంపురం వద్ద ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా 807 గ్రామాలకు శుద్దజలం పైపులైన్ ద్వారా పంపిణీ చేస్తారు. హిరమండలం, వంశధార రిజర్వాయరు నుంచి నీటిని తరలిస్తున్నారు. అక్కడ మొత్తం నీటి నిల్వ 19.350 టి.ఎం.సిలు కాగా ఇందులో శాశ్విత నిల్వ 16.685 టి.ఎం.సిలు మిగిలింది డెడ్ స్టోరేజీగా 2.674 టి.ఎం.సిల నీటి నిల్వలుంటాయి. ఈ రిజర్వాయరు నుంచి ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం, మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల్లో గ్రామాలకు ప్రతీ ఏటా 1.12 టి.ఎం.సిల నీటిని సరఫరా చేస్తారు. 807 గ్రామాల్లోని ప్రస్తుత లెక్కల ప్రకారం 6.78 లక్షల మందికి మరో 30 ఏళ్ల తరువాత 2051 నాటికి 7.85 లక్షల మంది జనాభాకు తాగునీటి అవసరాలు తీర్చే విధంగా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. ఇందు కోసం పెద్దదైన వాటర్ ట్రిట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఇది రోజుకు 84 మిలియన్ల లీటర్ల నీటిని శుద్ది చేస్తుంది. దీనికి అనుబంధంగా 53 సంప్ వెల్స్ ఏర్పాటు చేశారు. 27 భూఉపరితల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 18 భూగర్భ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 249 ఓవర్ హెడ్ సరఫరా ట్యాంక్‌లను నిర్మాణం చేశారు. వీటికై 48.25 కిలోమీటర్ల దూరం ఎం.ఎస్. పైపులు, 145.329 కిలోమీటర్లు డి.ఐ పైపులు, 852.060 కిలోమీటర్లు పొడువునా హెచ్.డి.పి.ఇ పైపులు, మొత్తం అన్ని రకాల పైపులు 1045.639 కిలోమీటర్లు పొడువునా ఏర్పాటు చేశారు. ఈ సమగ్ర సురక్షిత మంచినీటి పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్నడంతో ఉద్దానం వాసుల చిరకాల స్వప్నం ఫలిస్తోంది.

మాట నిలబెట్టుకున్న సి.ఎం జగన్, మంత్రి దా.సీదిరి : పరిపాలన దక్షుడు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని, ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కొనియాడారు. కిడ్నీ ఆసుపత్రిని భూమిపూజ చేసిన చేతులమీదుగా ప్రారంభోత్సవాలు చేయడం హర్షనీయమని అన్నారు.

గురజాడలో తృణధాన్యాల ప్రదర్శన

- చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం
- ప్రదర్శనలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మునసబుపేట స్థానిక గురజాడ గాయత్రి కళాశాలలో శ్రీశ్రీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ అనుబంధంతో, భాస్కర ప్రకృతి వ్యవసాయ రైతుల సేవా సంస్థ శ్రీకాకుళం సౌజన్యంతో తృణధాన్యాలపై ప్రదర్శనను మంగళవారం కళాశాల ఎన్సిసి విభాగం ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనను 14వ బెటాలియన్ ఎన్సిసి శ్రీకాకుళం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రసూన్ కుమార్ వండ లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ ప్రదర్శనలో పలురకాల తృణధాన్యాలను, చిరుధాన్యాలను విద్యార్థులతో పాటు ప్రజా పయోగం కోసం ప్రదర్శించటం హర్షణీయ మన్నారు. చిరుధాన్యాలతో సమతుల్య, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని, ప్రస్తుత కాలమానంలో యువత జంక్ ఫుడ్ లకు అలవాటుపడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే చిరుధాన్యాల ఆహారపు అలవాట్లను నేర్పించాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రముఖ ప్రకృతి వ్యవసాయ పరిశోధకులు దార్లపూడి రవి ఎన్సీసీ క్రెడిట్లకు, విద్యార్థులకు తృణధాన్యాల ఉపయోగాలను, ఆరోగ్యం పొందడానికి తృణధాన్యాలను ఏవిధంగా ఉపయోగించాలన్న అంశం పైన శాస్త్రీయంగా సమాచారాన్ని వివరించారు. ఈ సందర్భంగా తృణధాన్యాల ఉపయోగం పైన విద్యార్థులు చేసిన వీధి నాటకం అందర్నీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి స్వామి నాయుడు, కరస్పాండెంట్ అంబటి రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులకండం శ్రీనివాసరావు, గురజాడ విద్యాసంస్థల సంచాలకులు సంయుక్త, కళాశాల ఎన్సిసి అధికారులు కెప్టెన్ వంగా మహేష్, లెఫ్టినెంట్ వల్ల రేవతి, 14వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి సుబేదార్ మేజర్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి మూలాలను శోధించాలి

విశాలాంధ్ర-పలాస: కిడ్నీ వ్యాధి మూలాలను శోధించాలని, కిడ్నీ పరిశోధనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. ఈనెల 14 న పలాసకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు జిల్లా సమస్యలపై బహిరంగ లేఖను మంగళవారం కాశీబుగ్గలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ ఆసుపత్రిలో శాస్త్రవేత్తలును నియమించాలని, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సెంటర్స్ కేంద్ర ప్రభుత్వం వారితో సంప్రదించి ఈ వ్యాధి నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, 80 కేజీల జీడిపిక్కల బస్తాకు 16,000 మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే నేరుగా ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. వంశధారను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని, నేరేడు బ్యారేజీ వద్ద వంశధార నదీ జలాలను ఎడమ కాలువని ఇచ్ఛాపురానికి పొడిగిస్తే సుమారు రెండు లక్షల ఎకరాలకు నీరు అందుతుందని, దీని ద్వారా వలసలు నివారించ వచ్చానన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ జుత్తు. వీరాస్వామి, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి. భీమారావు ఉపాధ్యక్షులు బంగ్లా కుమార్, సహయ కార్యదర్శులు పాపయ్య, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న రాష్ట్రానికి ఎంతో అవసరం

విశాలాంధ్ర-కవిటి : జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమని, జగనన్న వాగ్దానికి ఎంతో అవసరం అని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని సహలాలపుట్టుగ గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ జగన్ హయాంలో జరిగిన అభివృద్దిని వివరించారు.వచ్చే ఎన్నికల్లో జగన్ను మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, గ్రామ పంచాయితీ సర్పంచ్ లక్ష్మిరవి ప్రదన్,ఎంపీటీసీ సభ్యులు బడ్డాయి మురళి,పీఎం తిలక్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలకాలి

మంత్రి డాక్టర్ సీదిరి

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఈనెల 14న కిడ్నీ పరిశోధన కేంద్రం ప్రారంభించేందుకు పలాస వస్తున్నారని, ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు తరలి రావాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కోరారు. మంగళవారం పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో వ్యాపార సంఘాల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పర్యటను విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు.పలాస నియోజకవర్గంలో గతంలో లేని అభివృద్ధి చేసానని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఈ ప్రాంతం అంటే ఎంతో అభిమానం ఉందని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకట్రావు మాష్టారు, ఏఎంసీ చైర్మన్ పీ.వి సతీష్ , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, 17వ వార్డు ఇంఛార్జ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్

విశాలాంధ్ర-మందస : పలాస నియోజకవర్గం పరిధిలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సి.ఎం వై.ఎస్.జగన్‌ను కోరుతూ రైతుల సమావేశం కోరింది. మంగళవారం హరిపురంలో రైతు సంఘాల సమన్వయ సమావేశం జరిగింది. 80 కేజీల జీడిపిక్కల బస్తా 16వేల రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొబ్బరి, ఇతర వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తిత్లీ తుఫాన్ బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. కొబ్బరి బోర్డును ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో ఉన్న సాగునీటి వనరులు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎం.మాధవరావు, కె.మోహనరావు, అజయ్‌కుమార్, ప్రసాదరావు, కొర్ల హేమారావు చౌదరి, ఎం.ఖగేశ్వరరావు, కామేశ్వరరావు, కృష్ణారావు, గురయ్య, రామక్రిష్ణ జోగారావు, భాస్కరరావు, ఎం.బాబూరావు, ముకుందరావు, తాతారావులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో కంటే అధనంగా వేతనాలు ఇస్తానని చెప్పి నేటికి అమలు చేయలేదని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లుకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటీయు ఆద్వర్యంలో మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, వేతనంలో సంఘం పింఛన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లును ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, గొందు నీలన్న, దుంపల సుధర్శన, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జన సంక్షేమ వారధి వైఎస్ జగన్ : ఎంపీపీ పైల

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : రాష్ట్రంలో జనసంక్షేమానికి వారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా కంచిలి మండలం బురదపాడు, ఎస్ఆర్‌సిపురం గ్రామాల్లో మంగళవారం వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటా పర్యటించి ఆయా కుటుంబాలకు వివరించారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందాలని, ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా భ్రస్టుపట్టిన విద్యారంగాన్ని కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని వివరించారు. గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేసి పరిపాలన వ్యవస్థను ప్రజల ముందుకు తెచ్చారని అన్నారు. సచివాలయాల పరిపాలన కోసం వేలాది ఉద్యోగాలను కల్పించారని పేర్కొన్నారు. ఇంకా ఎన్నో కార్యక్రమాల ద్వారా శభాష్ అనిపించుకుంటున్న జగన్ ఈ రాష్ట్రానికి మళ్లీ కావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, కొనపల సురేష్, సర్పంచ్ పైల మోహన్‌రెడ్డి, డొక్కరి బలరాం, పైల త్రినాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

150 రోజులు పూర్తిచేసుకున్న అన్నాక్యాంటీన్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పేదవాడి ఆకలితీర్చాలన్న లక్ష్యంతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, టిడిపి ఎన్ఆర్ఐవింగ్ వారి ఆర్థిక సహాయంతో స్థానిక టీడీపీ కార్యాలయం అవరణలో, టెక్కలిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు మంగళవారంతో 150రోజులు పూర్తిచేసుకుందని అన్నా క్యాంటీన్ నిర్వహాకులు లాడి శ్రీనివాస్, ధర్మాన నాగరాజులు అన్నారు. 150 రోజులుగా అన్నాక్యాంటీన్లు ద్వారా రోజుకు 500నుంచి 1000 మందివరకు పేదప్రజలకు రూ. 5లకే రుచికరమైన భోజనం అందిస్తున్నామని ఇది చాల సంతోషకరమని వారు తెలిపారు. ఈ క్యాంటీనులకు టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, దాతలు, ఆర్థికంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ రుణపడిఉంటుందని వారు తెలిపారు. ముఖ్యంగా అన్న క్యాంటీను ప్రతి రోజు సహాయసహకారాలు అందించిన మంగి రమణ, అచ్చెయ్యరెడ్డి, పాగోటి ముత్యరాజు, మట్ట మోహన్‌రావులను టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వాన్ని ఆదరించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: వై.సి.పి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలతో చాలామంది లబ్ధిపొందుతున్నారని జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మంగళవారం మండలంలో కొఠారి గ్రామంలో సర్పంచ్ దుక్క ధనలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ప్రచార కార్యక్రమంలో ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మలతో కలిసి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు తెలుసుకున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధానాలు వివరించి, రాబోయే రోజుల్లో మరింత సంక్షమం కోసం అతనే సి.ఎం. కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మండల జె.సి.ఎస్ అధ్యక్షులు ఆశి పురుషోత్తం, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజు, ఉమాశంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి : ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-ఆమదాలవలస : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి న్యాయబద్ధమైన కోర్కెలను ప్రభుత్వం స్పందించి తక్షణమే పరిష్కరించాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ ఆఫీసు ఆవరణలో నిరసన దీక్షను అంగన్వాడీ లో నిర్వహించారు. ఇందులో సంఘీభావంగా పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా సిఐటియు, ఏఐఎస్ ఎఫ్, ఫ్యాప్టో, జనవిజ్ఞాన వేదిక సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు మద్దతు మాట్లాడారు. సిఐటియు నాయకులు బదిరి కృష్ణమూర్తి, సీనియర్ సిటిజన్ ఫారం నాయకులు బొడ్డేపల్లి మోహన్‌రావు, పెన్షనర్ల సంఘం కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దన్ రావు, అంగన్వాడి నాయకులు భూలక్ష్మి, మాధవి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్క రించాలని, గౌరవ వేతనం కాకుండా నిర్ణీత వేతనాన్ని అందించాలని, ప్రభుత్వ ఉద్యో గులుగా పరిగణించాలని సమ్మె నోటీసులో ఇచ్చిన అంశాలను తక్షణమే పరిష్కారం చేయాలని సంఘీభావం తెలిపిన నాయకు లు కోరారు. ప్రభుత్వం సమస్యలను పరిష్క రించే వరకు సమ్మె కొనసాగుతుందని నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, మినీ అంగన్వాడీలు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రకు వైసీపీ శ్రేణులు సన్నద్ధం

విశాలాంధ్ర-పాతపట్నం : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు పాతపట్నం వైసీపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. పాతపట్నంలో బుధవారము జరగనున్న బస్సు యాత్రకు భారీ స్థాయి జనసమీకరణకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు చర్యలకు రూపకల్పన చేస్తున్నారు. సామాజిక నాయకుల స్టేజికై మంగళవారం సాయంత్రం పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి, నవరత్నాల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ కె ఎస్ నారాయణ మూర్తి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ యాదవ్‌తోపాటు పి ఎ సి ఎస్ అధ్యక్షులు ఎం శ్యామ్ సుందర్ రావు, ఎమ్మెల్యే తనయుడు శ్రవణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, వైసీపీ విభాగ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గురాడి అప్పన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు చీకటి పద్మరాజు, గోకవలస రాము, పనుకు మోహన్‌రావు సీఐఎం వినోద్ బాబు, ఎస్సై మహమ్మద్ యాసిన్ మరియు వైసిపి నాయకులు పడ్డ నేతాజీ, కనకల బైరాగి, కనకల రామయ్య, పోలుబోతు బుద్దు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు యూనిఫాం అందజేత

విశాలాంధ్ర-జలుమూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు యూనిఫాంలు అందజేశారు. జలుమూరు వైద్యాధికారి ఆదేశాలు మేరకు పీహెచ్సీలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలందరికీ యూనిఫాంలు పంపిణీ చేస్తున్నామని, ఆశా కార్యకర్తలందరూ యూనిఫాం తప్పనిసరిగా ధరించి, విధులకు హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖ పర్య వేక్షక సిబ్బంది తెలిపారు.

ఉద్దానం కిడ్నీకి 'జల్‌జీవన్' భరోసా

14న ముఖ్యమంత్రిచే మకరాంపురం వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : ఉద్దానం పేరు వినగానే పచ్చని ఉద్యాన వనాలతో చక్కనైన వ్యవసాయ పంటలతో మంచి దిగుబడులు సాధిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం ప్రతి ఒక్కరికి గుర్తుకొస్తుంది. కాని ఒకప్పటి ఉద్దానం పరిస్థితులకు నేటి స్థితిగతులకు పూర్తి భిన్నమైన వాతావరణం నెలకొంది. ఉద్యాన వ్యవసాయ పంటలకు నిలయంగా పాడి పశువుల పెంపకంతో చక్కగా జీవించే ఉద్దానం నేడు కిడ్నీ వ్యాధులతో గత రెండు దశాబ్దాలుగా ఆందోళనలో కొట్టుమిట్టాడుతుంది. శ్రీకాకుళం జిల్లాలో కవిటి, కంచిలి, సోంపేట, పలాస నియోజకవర్గంలో వజ్రపుకొత్తూరు, మందస ప్రాంతాలతో కూడిన ఉద్దానం ప్రాంతంలో ఏ గ్రామంలో విన్నా కిడ్నీ వ్యాధులతో జనం నానా అవస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో ఏళ్లుగా సాగుతున్న పరిశోధనలలో చివరకు తాగునీటి సమస్యను మూలంగా భావించడంతో ప్రభుత్వం దృష్టి నాణ్యమైన తాగునీరు అందిస్తే తప్పా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల సమస్యకు చరమగీతం పాడలేమన్న నిర్ణయానికి రావడంతో ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా భారీ తాగునీటి ప్రాజెక్టును కేటాయించడంతో దాదాపుగా పనులు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం కంచిలి మండలం మకరాంపురం వద్ద భారీస్థాయిలో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను ప్రారంభించేందుకు గురువారం హాజరు కానున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం యావత్తు ఇక్కడ ఏర్పాట్లును యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఉద్దానం వాటర్ ప్రాజెక్టు, రెవెన్యూ, విద్యుత్, పోలీస్ తదితర శాఖల అధికార యంత్రాంగాలు రేయింబవళ్లు శ్రమించి ప్రారంభోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మకరాంపురం వద్ద ఏర్పాటు చేసిన జల్‌జీవన్ మిషన్ అండర్ గ్రౌండ్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్ ద్వారా సోంపేట, కంచిలి, కవిటి మండలాలకు తాగునీటి సరఫరా ఇంటింటికి కొళాయిల ద్వారా చేపట్టేందుకు గత మూడేళ్లుగా పనులు కొనసాగుతున్న విషయం తెల్సిందే. బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు జిల్లాలోని వంశధార నది నుంచి హిరమండలం గొట్టా బ్యారేజ్ వద్ద శుద్ధి చేయబడిన నదీ జలాలను సుమారు 180 కిలోమీటర్ల దూరంలో గల ఉద్దానం ప్రాంతానికి తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 700 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా అటు పలాస నియోజకవర్గంతో పాటు, ఇటు ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో ప్రతి ఇంటికి చేర్చాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే పలుమార్లు ట్రైల్ రన్‌లు నిర్వహించి చిన్నపాటి లోపాలు మినహా ఉద్దానం వరకు మంచినీటి సరఫరాను విజయవంతం చేసేందుకు అధికారులు విజయం సాధించిన విషయం తెల్సిందే. ఇప్పటి వరకు ఉద్దానం ప్రాంతానికి సుమారు 20 ఏళ్ల క్రితం ప్రారంభించబడిన ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా చెప్పుకోబడినప్పటికి ఈ పథకానికి అందించే నీరు మాత్రం ఉద్దానం ప్రాంతంలోని బోర్‌వెల్స్, అలాగే భారీ బావుల ద్వారా సేకరిస్తున్న విషయం తెల్సిందే. ఈ విధానంలో గాకుండా నిరంతరం ప్రవహించే నాగావళి నుంచి నాణ్యమైన నీటిని ఉద్దానం ప్రాంతానికి తరలించే బృహత్తరమైన ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడం పట్ల ఈ ప్రాంత వాసుల్లో హర్షం వ్యక్తమవుతుంది.

గ్రామాల్లో పూర్తి కాని పనులు : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో త్వరగా ప్రారంభించాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి మకరాంపురం వద్ద బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను ప్రారంభిస్తున్నప్పటికి గ్రామాలకు నీటి సరఫరా చేయడంలో ఇంకా అనేక చోట్ల అవాంతరాలు అధిగమించి పనులు పూర్తి చేయాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో చేపడుతున్న ఈ భారీ ప్రాజెక్టులో పెద్దసంఖ్యలో గ్రామాలకు పైపులైన్లు వేయకపోవడం, ఇంటింటా కొళాయిలు నిర్మించకపోవడం గమనార్హం. దీని కోసం ఎప్పుడెప్పుడా అంటూ ఉద్దానం ప్రజలు ఎదురు చూస్తున్నారు. నాణ్యమైన శుద్ధి జలాలుగా ప్రజల ఆరోగ్యానికి భరోసాగా పేర్కొంటున్న నాగావళి జలాలను ఉద్దానానికి తరలించడం భగీరథ ప్రయత్నమే అయినప్పటికీ ఈ భారీ ప్రాజెక్టు ద్వారా ఫలితాలు ఉద్దానం ప్రజలకు అంది కిడ్నీ వ్యాధుల నుంచి శాశ్వత విముక్తి పొందాలని ఆకాంక్షిద్దాం.

విద్యార్థులు సామాజిక బాధ్యత అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : విద్యార్థులు క్రమశిక్షణ సామాజిక బాధ్యతతో ఉండాలని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డైరెక్టర్. ప్రొఫెసర్ కొక్కిరాల వెంకటగోపాలధనబాలాజీ అన్నారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - శ్రీకాకుళం స్టూడెంట్ వెల్ఫేర్ మరియు ఎన్.ఎస్.ఎస్ సంయుక్తంగా నిర్వహించిన ప్రధాని మంత్రి పిలుపు మేరకు వీక్షిత్ భారత్ 2047 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కో విద్యార్థి ఒక్కో రంగంలో మంచి స్థాయిలో స్థిరపడి మంచి పేరు తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. వీక్షిత్ భారత్ 2047 అనంతరం ఎన్ ఎస్ ఎస్ అధ్వర్యంలో హాస్టల్ బ్లాక్,యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ సంకల్పం చేశారు. కార్యక్రమంలో ఓఎస్డీ సుధాకర్ బాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామకృష్ణ ముని,డీన్ మోహన్ కృష్ణ, ఎస్.వో. డా.అసిరినాయుడు. ఎన్ ఎస్.ఎస్.కో. ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు, డీన్ వెల్ఫేర్ గేదెల రవి, పీవోలు డా.వి. సింహాచలం, డా.ఆర్.శ్రీనివాసరావు, డాక్టర్ ఈశ్వర్ రావు, మల్లీశ్వరి, పిఆర్ఓ, మామిడి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ లా నేస్తం ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు వైఎస్సార్ లా నేస్తం ద్వారా చెల్లించే ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరం అని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఆంధ్ర ప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఆగూరు ఉమా మహేశ్వర రావు చౌదరి లక్ష్మణ రావు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జూనియర్ న్యాయవాదులకు వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అని ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో ఎన్నో రకాల పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.

దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రేవ. పి. కృపానందం ఆధ్వర్యంలో చాపరలో గల మున్నా చర్చ్‌లో జరిగిన కార్యక్రమంలో డి. బోసుబాబు పాస్టర్స్, కుటుంబసభ్యులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల పాస్టర్స్ కుటుంబల ఐక్యక్రిస్టమస్ వేడుకలను చాపరలో మున్నాచర్చ్‌లో మంగళవారం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు కృపానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవ. కె.వి సల్మాన్ తదితర పలువురు అనేకంశాలపై మాట్లాడారు. రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి డి.బోస్‌బాబు క్రిస్టమస్ సందర్భంగా ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ దుస్తులు పంపిణీ చేపట్టారు. ఎం.వి జోసఫ్ అధ్యక్షత వహించిన ఈ ఫెలోషిప్ కార్యక్రమంలో వారితో పాటుగా రెవ. పి. కృపానందం, సెక్రటరీ కె.వి సాల్మన్‌లతోపాటు కమిటీ సభ్యులు బి.సుక్కు చంద్రపాల్, జాన్, కృపాదానం, ఎన్. విచిత్రో, తదితరులున్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పోస్టు ఆఫీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగు సమస్యలు కేంద్రప్రభుత్వం పరిష్కరించాలని, దేశ వ్యాప్త జాతీయ గ్రామీణ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని మంగళవారం స్థానిక పోస్టు ఆఫీస్ ముందు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి పోస్టల్ సిబ్బంది నిరవాధికసమ్మె నిర్వహించారు. గ్రామ స్థాయిలో పోస్టల్, ఆర్థిక సేవలు, ప్రభుత్వ పథకాలు అందిస్తున్న జీడీఎస్ ఉద్యోగులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని, పని కాలం తక్షణము 8 గంటలు చేయాలని, ప్రభుత్వ హెూదలో అన్ని రకాల అలవెన్సులు, గ్రాట్యూటీ పెంపు, మెడికల్ బెనిఫిట్స్ కల్పించాలని అలాగే గ్రామీణ తపాలా వ్యవస్థకు సంపూర్ణ ప్రభుత్వ హెూదా కల్పించాలని, ఉద్యోగ సర్వీసులకు అనుగుణంగా జీడీఎస్‌లకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక అయ్యప్ప పంచాయతన ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. దుర్గా గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పకు వేకువ ఝాము నుండి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షాదారులు పాల్గొన్నారు. సాయంత్రం అయ్యప్ప విగ్రహంతో తిరువీధిని ఆలయం వద్ద నుండి మెయిన్‌రోడ్డు ఫకీర్‌పేట, రైల్వేస్టేషన్‌రోడ్డు, బంగ్లారోడ్డు, ఆసుపత్రి రోడ్డు, రథంవీధుల మీదుగా చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణ భజనలతో వివిధ సన్నిధానాలకు చెందిన దీక్షాపరులు పాల్గొన్నారు.

ఘనంగా అష్టశంభు యాత్ర

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో సోమవారం రాత్రి నుండి నందీశ్వరుల తిరువీధి కార్యక్రమంతో భక్తుల కోలాహలం నెలకొంది. పట్టణంలో వివిధ శివాలయాల నుండి నందీశ్వరుని రథంపై కొలువు తీరిన పార్వతి పరమేశ్వరుల ఊరేగింపులను నిర్వహించి అష్టశంభు (ఏకాదశ)యాత్ర ప్రాంతానికి చేర్చారు. పాతాళ సిద్దేశ్వర హరగౌరీ శైవ పీఠం, ఉమా మహేశ్వరాలయం, నీలకంఠేశ్వరాలయం, నర్మదేశ్వరా లయం, చంద్రశేఖరాలయం, ఖండేశ్వరాలయం, తారకేశ్వరాలయం, ఉమా రామలింగేశ్వరాలయం, చిదంబరేశ్వరాలయం, రత్నేశ్వరాలయం, కాశీవిశ్వేశ్వరాలయంల నుండి సుందరంగా అలంకరించిన రథాలు యడ్ల బండ్లపై స్వామివార్లను ఊరేగించి దాసన్నపేటకు చేర్చే కార్యక్రమం అత్యంత భక్తి పారవశ్యంతో సాగింది. మంగళవారం వేకువఝాము మూడు గంటల వరకూ అక్కడే ఉంచి ప్రత్యేక పూజలు , అఖండ హారతులిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు యాత్రలో పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకపోవడం బాధాకరం

విశాలాంధ్ర-పలాస : అంగన్వాడీలకు కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచాలని, గ్రాట్యూటి అమలు చేయాలని యూనియన్ నాయకులు గణపతి, ప్రాజెక్టు కన్వీనర్ సునీత డిమాండ్ చేశారు. కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటి ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. యాప్ లను తగ్గించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని కోరారు. చివరి జీతంలో సగం పించన్ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్ అప్పలనరసమ్మ, ఆర్ భవాని, పి గన్నెమ్మ, యం కరుణ, బి నిర్మల, యం తులసి, పి కల్యాణి, పిపద్మావతి, పార్వతి, తదితులున్నారు పాల్గొన్నారు.

సీఎం పర్యటను విజయవంతం చేయాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఈనెల 14న పలాస, కంచిలి మకరాంపురంలలో పర్యటిస్తున్నారని ఆయన పర్యటనను వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలాసాలోని మకరాంపురంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార ఉద్దానం మంచినీటి ప్రాజెక్టుని, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అలాగే అక్కడే 60 ఎకరాల్లో నిర్మించనున్న ఇండస్ట్రియల్ పార్కుకు కూడా శంకుస్థాపన చేస్తారని, దశాబ్దాల తరబడి ఉన్న కిడ్నీ వ్యాధుల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించిన జగన్మోహన్‌రెడ్డికి మనమంతా జేజేలు పలకాలని అయన సూచించారు. మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, సింగుపురం వినోద్ తదితరులు ఉన్నారు.

అనాధలకు సీతయ్య ఫౌండేషన్ తోడు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ ప్రాంగణంలో వృద్ధురాలు గత పన్నెండేలుగా తన మనవడితో కలిసి ఉంటూ కాలాన్ని నెట్టుకొస్తు త్రాగుడుకు బానిసైన కొడుకుతో హింసను అనుభవిస్తున్న వారికి సీతయ్య పౌండేషన్ తోడుగా నిలిచింది. స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న యువతి రుచిత విషయాన్ని జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు దృష్టికి తీసుకెళ్ళింది. స్పందించిన ఆయన సీతయ్య ఫౌండేషన్‌కు తెలపడంతో ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమేష్ ఆధ్వర్యంలో బృంధం పట్టణానికి చేరుకుని బాధిత వృద్ధురాలిని, ఆమె మనవడిని అక్కున్న చేర్చుకుంది. బాలుడి తండ్రి మధ్యానికి అలవాటు పడగా తల్లి ఎటో వెళ్లిపోగా వృద్ధురాలు ప్రతీరోజు భిక్షాటన చేసి పొట్ట పోషించుకుంటున్నారు. బిక్షాటనతో వచ్చిన మొత్తాన్ని బాలుడి తండ్రి కొట్టి లాక్కుంటున్నాడని, అలాగే ఆ పిల్లవాడి భవిష్యత్తు కూడా పాడవుతుందని వారికి ఏదైనా మార్గం చూపమని దాసరి రాజు సీతయ్య ఫౌండేషన్ తెలిపారు. బాధితుల బాధ్యతను సీతయ్య ఫౌండేషన్ చూసుకుంటుందని, అలాగే పిల్లవాడిని ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి శేఖర్, రోకళ్ళ భాస్కర రావు, కలియ గౌడో, నాగరాజు, సతీష్, రఘు, మాధవ్, దుర్ధిష్టి, కాళీ, జంగమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరమ్మ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం గంగుపేట అశా కార్యకర్త నాగేశ్వరమ్మ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మనీషా అన్నారు. తిలారు పీహెచ్‌సీ కస్తూరిపాడు ఉపకేంద్రం పరిధిలోని గంగుపేట అశాకార్యకర్త నాగేశ్వరమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం డాక్టర్ మనీషా తిలారు అసుపత్రిలో సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీషా మాట్లాడుతూ నాగేశ్వరమ్మ వృత్తి విషయంలో సమయపాలన, అమె తీరు అభినందనీయమని అమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, ఈవో శరత్ చంద్ర, సుశీల, రమణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బానాదిలో గౌరీ పరమేశ్వరుల నిమజ్జన మహోత్సవం

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొప్ప వెంకటరావు

విశాలాంధ్ర-వేపాడ : నేడు అనగా బుధవారం బానాది గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల నిమజ్జన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొంప వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 5. గంటల నుండి గౌరీ పరమేశ్వరులకు ధూప దీప నైవేద్యములతో పూజా కార్యక్రమం నిర్వహించడంతో పాటు రాత్రి 9 గంటల నుండి గ్రామంలో బాలు రైడర్స్ డీ జోడి విన్నర్ రమేష్ గ్రూప్ చే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం అలాగే బాలనాగమ్మ బుర్రకథ, రేలా రేలా కార్యక్రమాలతో పాటు సీతారామాంజనేయ కోలాటం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడును. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ యువనేత గొంప కృష్ణహాజరవుతా రున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొవాలని ఆయన కోరారు.

ఏడుకోట్ల మహామంత్రాల కన్నా... ఒక్క రామనామం మిన్న...

ఆనందాశ్రమ పీఠాదిపతులు శ్రీనివాసానంద సరస్వతి స్వామి

విశాలాంధ్ర-వేపాడ : ఏడు కోట్ల మహా మంత్రాల కన్నా ఒక్క రామనామం మిన్న అని ఆనందాశ్రమ పిఠాదిపతులు శ్రీనివాసానంద సరస్వతి స్వామి అన్నారు. సమరసత సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని జాకేరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతుల సమర్పణలో హిందూ ధార్మిక సమ్మేళనం మంగళవారం భక్తి పారవశ్యంగా జరిపారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ పాల్గొని చేసిన ఆధ్యాత్మిక ప్రసంగం భక్తులను భక్తి పారవస్యంలో ముంచె త్తింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రామాలయం ఉన్నట్లే ప్రతి హృదయంలో ఆత్మారాముడు ఉంటాడన్నారు. రాముడు పుట్టిన దేశం మన భారతదేశమని, జగానికి అంతటికి రాముడు దేవుడు అయినందున జగదభిరాముడుగా మనం కొలుస్తున్నామన్నారు. 980కోట్ల సంవత్సరాల క్రితం హిందూ మతం ఆవిర్భవించిందని అందుకనే మనం హిందువులుగానే పుట్టి హిందువు గానే మరణిద్దామన్నారు. ప్రతి ఇంటిలో రామాయణం, భారతం, భగవద్గీత వంటి పవిత్ర గ్రంధాలు ఉన్ననాడే మనం హిందువులమని గొప్పగా చెప్పుకోవచ్చన్నారు. ఎందరో ప్రతివ్రతలు మన భారతదేశంలో పుట్టారు తప్ప మరేదేశంలోను పుట్టలేదన్నారు. హిందువుల్లోనే ముత్తయిదువులు ఉన్నారని, ముత్తయిదువులంటే మెడలో తాళిబొట్టు, నుదుట కుంకుమ బొట్టు, చేతికి గాజులు, పాపిడిలో పసుపు, కాళ్ళకి మెట్టెలు ఉన్నవారే హిందువులన్నారు. రాముడు ఆలయం అయోధ్యలో ఉండేదని బాబరు అనే దుర్మార్గుడు ఆనాడు కూలదోస్తే 500ఏళ్ళ తర్వాత మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రామాలయ పునర్నిర్మాణం జరుపుతున్నారన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఆలయ నిర్మాణంపనులు దాదాపుగా పూర్తి చేసినందున జనవరి 22న అత్యంత వైభవోపేతంగా ప్రారంభోత్సవ సంబరం జరుగుతుందన్నారు. అలాగే పీఎం నరేంద్రమోడీ చొరవతో మొన్నటి వరకు ఇరుకుగా ఉన్న కాశీ ని వెడల్పు చేసి చారిత్రత్మాకంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. దేశంలో పేదరికం పోతేనే మతమార్పిడులు ఆగుతాయన్నారు. అమెరికా వంటి దేశాలు ఇక్కడ మతమార్పిడులను ప్రోత్సహిస్తూ ఫాస్టర్లకు జీతాలిచ్చి హిందువులను క్రిస్టియన్లుగా మార్చి వారి ఓట్లతో మన దేశంలో పదవులుపొంది దేశాన్ని ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. ఈ మోసాలను హిందువులు గ్రహించి మత మార్పిడులను అడ్డుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాగా స్వామీజీని గ్రామ పెద్దలు బుద్ధ అప్పలనాయుడు,ఎంపీటీసీ సభ్యులు టీవీ రమణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, కొత్తవలస మాజీ సర్పంచ్ కొరుపోలు అప్పారావు, ముక్కా రామకృష్ణ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే సాయంత్రం వరకు భజనా కార్యక్రమాలు జనరంజకంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ నాయకులు ఓలేటి సత్యనారాయణ,జిల్లా మహిళా సంయోజిక్ సుంకరి లక్ష్మి, ఏడువాక మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

దేవునికి చందాలంటూ దగా చేసారు

అట్టాడలో ఓరియల్ వ్యాపారుల తీరు
పంచాయితీ స్థలాన్ని అప్పగించేందుకు మీనమేషాలు

విశాలాంధ్ర-జామి: మీగ్రామంలో దేవునికి చందాలు ఇస్తాం.. మమ్మల్ని రియల్ వ్యాపారాన్ని చేసుకోనివ్వండి అంటూ గ్రామస్థులను, గ్రామ పెద్దలను దగా చేసారు ఓరియల్ వ్యాపారులు. గ్రామానికి ఎంతో చేస్తున్నారని ఎంతో సంతోషపడిన గ్రామస్థులకు అసలు మోసం తెలుసుకుని ఆశ్చర్యపోతున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని అట్టాడ గ్రామ పంచాయితీ పరిదిలో దాదాపు 30 ఎకరాలలో లేఅవుట్ వేసి రియల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న భీమునిపట్నం పేరుతో ఉన్న ఓరియల్ సంస్థ కాల క్రమేణా నిభందనలు పక్కన బెట్టి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తమ పని అయిపోయిందనే ధీమాతో గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని పట్టించుకోలేదు. అయినా మనకెందుకులే అనుకుని గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్నదొర తమ పంచాయితీకి రిజిస్ట్రేషన్ చేసిన 10శాతం భూమిని అప్పగించాలని రియల్ సంస్థ ప్రతినిధులను కోరినా పట్టించుకోలేదు. అధికారులు సైతం దీనిపై అడిగినా నిర్లక్ష్యమే సమాధానం అయింది. తమ ప్లాట్‌ల అమ్మకాలు పూర్తియిన తరువాత అప్పగిస్తామని చెబుతున్నారు. ఇప్పటికే లేఅవుట్ వేసి 5 ఏళ్ళుపైగా అయినట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో పాలక వర్గంలోని కొందరు గ్రామంలోని దేవునికి చందాలు తీసుకోవడం వలనే రియల్ వ్యాపారులు ఈవిదంగా వ్యవహరిస్తున్నారని, అయినా ఈవిషయంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామంలోని యువకులు ఖరాకండీగా చెబుతున్నారు. ఈరియల్ వ్యాపారుల దగా విషయంలో అధికారులు మౌనం వహించడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి.

అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి భిన్నంగా నిర్వీర్యం చేస్తే తమ పోరాటాలు తీవ్రం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలు స్పష్టం చేసారు. సమస్యల పరిష్కారం కోరుతు మంగళవారం పట్టణంలో అర్బన్ రూరల్ ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టుల పరిధి అంగన్వాడీ కేంద్రాల నిర్వహకులు పెద్ద ఎత్తున ర్యాలీ చేసి నిరసన గళాన్ని విన్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంగన్వాడీల పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, జాతీయ విద్యా విధానం 2020ను ఉపసంహరించాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, ప్రీస్కూల్స్ బలోపేతం చేసే కార్యాచరణ జరపాలని, కనీసం 26వేల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి లక్ష్మినారయణ ఆద్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ ప్రతినిధులు హైమావతి, సుబ్బలక్ష్మి, విజయ, సురేఖ, సరస్వతి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల నడుమ కార్తీక సమారాధన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలిపేట, ఎన్.సి. ఎస్ గార్డెన్స్ వద్ద జరిగిన ' కార్తీక సమారాధన' కు ముఖ్య అతిథిగా డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో వనసమారాధన నిర్వహించడం అనేది పూర్వము నుండి ఒక సంప్రదాయంగా వస్తుందని, ప్రజలు అందరూ కలసి మెలిసి ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో నాటి పెద్దలు ఇటువంటి కార్యక్రమంలు నిర్వహించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యన్నారాయణ వ్రత్రాలు, ఆటలు,పాటలు, హౌసీ, లక్కీడిప్, మ్యూజికల్ చైర్ తదితర వినోద కార్యక్రమంలు నిర్వహించారు. వనసమారాధనలో కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ నారాయణమ్ శ్రీనివాసరావు, ప్రాజెక్టు చైర్మన్ కుమ్మరిగుంట శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆదివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణమూర్తి, కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, బొడ్డు సత్యనారాయణ,కందుల సంతోష్,బండారు చంద్రశేఖర్, రాంజీ,రామారావు, పెంటపాటి శ్రీనివాసరావు,మండవిల్లి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో నగరాభివృద్ధి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అందరి సహకారంతో నగరాభివృద్ధి సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములు నాయుడు అన్నారు. మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన నెలవారి కార్యక్రమంలో భాగంగా కమిషనర్ శ్రీరాములనాయుడు ప్రత్యేక వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఉచిత రీతిన ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని అన్నారు. నూతన ఆవిష్కరణ ఆలోచనలతో స్వచ్ఛంద సంస్థల సలహాలు సూచనలు ఎంతో అవసరం అని అన్నారు. అందుకు తగ్గ సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన పరిస్థితుల్లో అదే స్థాయిలో నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక కృషితో నగర సుందరీకరణ సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు డా.తిరుమల ప్రసాద్, డా. కృష్ణ శాంతి తదితరులు పాల్గొన్నారు.